# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 3, ఆగస్టు, 2015

పేదల గృహనిర్మాణ కార్యక్రమాన్ని తెలంగాణలో దశలవారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. హైదారాబాద్ నగరంలో, ఇతర ప్రాంతాల్లో పేదల గృహసముదాయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను అన్వేషించాలని చెప్పారు.

గృహనిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్‌రావు, ఎంజి. గోపాల్, ప్రదీప్‌చంద్ర, బిఆర్.మీనా, దానకిషోర్, రామకృష్ణారావు, శాంతికుమారి, రంగారెడ్డి కలెక్టర్ రఘునందన్‌రావు, స్మితాసబర్వాల్ తదితరులతో గృహనిర్మాణంపై సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

హైదరాబాద్ నగరంలో పేదల కోసం పెద్ద ఎత్తున ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, ఇందుకోసం అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని చెప్పారు. జిఒ నెం. 59 ద్వారా ప్రభుత్వ భూములను క్రమబద్దీకరించగా వచ్చిన డబ్బులను గృహనిర్మాణానికి వాడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. బంజారా హిల్స్, జూబ్లిహిల్స్ లాంటి ప్రాంతాల్లోకూడా పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కేటాయింపులు బడ్జెట్‌లో ఉన్నాయని, ఇంకా ఎక్కువైనా నిధులు సర్దుబాటు చేయాలని అధికారులకు సూచించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం